క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తిరుమలగిరి : తాటిపాముల సబ్ స్టేషన్ పరిధిలోని తాటిపాముల, నందాపురం, ఈదులపర్రె తండా, శ్రీరామ్ తండా గ్రామాల్లో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వేణుగోపాల్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

నూతనకల్ : దిర్శనపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ప్రణయ్ గురువారం తెలిపారు. చెట్ల కొమ్మ ల తొలగింపుతోపాటు మరమ్మతుల కారణంగా ఉదయం 7గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

నూతనకల్ : చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బిక్కి పృథ్వీ స్మారకార్థం అతడి తల్లిదండ్రులు బిక్కి రమేష్-అనితలు గురువారం సూర్యాపేటలోని వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులుసు సుధాకర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

వరి పంటల పరిశీలన

మద్దిరాల : సంధ్య 9359 వరి వంగడంతో పంట దిగుబడి గణనీయంగా పెరుగుతుందని నూజివీడు కంపెనీ ప్రతినిధి నాగయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో కస్తూరి శ్రీనివాస్‌రెడ్డితోపాటు మరికొంది మంది రైతులు నాటిన సంధ్య రకం వరి పంటను పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట రైతులు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సోమిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ప్రతిష్ఠ ఉత్సవాలు ప్రారంభం

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని సీతారాంపురం కాలనీలో నిర్వహిస్తున్న దేవాలయ ప్రతిష్ఠ ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రతిష్ఠ ఉత్సవాలను గ్రామస్తుల సహాయ సహకారంతో నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీసీతారామలక్ష్మణ, అభయాంజనేయ, గణపతి, శిఖర కీర్తి ధ్వజ ప్రతిష్ఠ కార్యక్రమాలను మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు.

ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని గ్రామాల్లో గురువారం రంజాన్ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మతపెద్దలు మాట్లాడుతూ రంజాన్ పర్వదిన విశిష్టతను వివరించారు. వేడుకల్లో ముస్లింలు, పలువురు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి


ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి


సూర్యాపేటలో ఈద్గా వద్ద ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు


పెన్‌పహాడ్ : అనంతారంలో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


తిరుమలగిరిలో..


అర్వపల్లి : కుంచమర్తిలో శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే


మద్దిరాలలో శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే సామేల్


అర్వపల్లి : తిమ్మాపురంలో..


చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో..


నూతనకల్‌లో..


తుంగతుర్తిలో..

కొనుగోలు కేంద్రం ప్రారంభం

తిరుమలగిరి : రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధరను పొందాలని మండల వ్యవసాయ అధికారి డి.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం అనంతారం, అంబేద్కర్ నగర్‌లలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సైదయ్య, ఏఈఓలు వెంకట్‌రెడ్డి, శ్రీను, సీసీ లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికి పోరాటం

నూతనకల్ : రైతుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేసేది ఏఐకేఎస్ మాత్రమేనని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందాల శంకర్‌రెడ్డి అన్నారు. గురువారం ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. భూస్వామ్య వలస పాలనకు, వడ్డీ వ్యాపారుల దోపిడీకి వ్యతిరేకంగా రైతులను సంఘటితపర్చి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు గజవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, తొట్ల లింగయ్య, శ్రీను, సామ వెంకట్‌రెడ్డి, అనంతుల రాఘవులు, ఎర్ర ఉప్పల్‌రెడ్డి పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

అర్వపల్లి : మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెం, కొత్తకాలనీలలో గురువారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 150 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ బి. అర్జున్, సిబ్బంది యాదగిరి, యాకయ్య, రైతులు నోముల సైదులు, వల్లాల సత్యనారాయణ, కన్నెబోయిన లింగయ్య, కుంభం కిరణ్, కొరపిడత అవిలయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు తోఫాల పంపిణీ

అర్వపల్లి : రంజాన్ పండుగ సందర్భంగా మండల పరిధిలోని అడివెంల గ్రామంలో రేఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ గురువారం గ్రామ ముస్లింలకు రూ.25 వేల విలువ చేసే తోఫాలను పంపిణీ చేశారు. దుస్తులు, బియ్యం, నూనె, పంచదార, ఇతర సరుకులతో కూడిన తోఫా బ్యాగులను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడ్డి పద్మ, ముస్లింలు షేక్ సైదా, అన్వర్, రహీం, ఉమర్ పాష, యాకూబ్, యాసిన్, గౌసియాబేగం, సుల్తాన్, లతీఫ్, సర్దార్‌బీ, మహబూబి, కౌసర్, మదార్‌సాబ్, సోని, షాజాబి పాల్గొన్నారు.

వెంకటయ్య ఆశయాలను సాధిద్దాం


బొమ్మగాని వెంకటయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

దురాజ్‌పల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, గీత పనివారల రాష్ట్ర నాయకుడు బొమ్మగాని వెంకటయ్య ఆశయాలను సాధించాలని సీపీఐ రాష్ట్ర నాయకుడు మల్లెపల్లి ఆదిరెడ్డి, కేవీయల్ పిలుపునిచ్చారు. వెంకటయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అనంతుల మల్లేశ్వరి, ఏఐటీయూసీ ప్రాంతయ అధ్యక్షుడు దంతాల రాంబాబు, నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, దొరిపెల్లి శంకర్, ఖమ్మంపాటి అంతయ్య, రాము, రేగటి లింగయ్య, ప్రభాకర్, శ్రీకాంత్, పాషా పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ


మద్దిరాలలో చామకూరి మల్లేష్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మద్దిరాల : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చామకూరి శ్రీనివాస్ సోదరుడు చామకూరి మల్లేష్, అదే విధంగా మండల కేంద్రానికి చెందిన బోలగాని మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. దీంతో ఎమ్మెల్యే మందుల సామేల్ గురువారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా పోలుమల్ల గ్రామానికి చెందిన రేసు లింగయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో అతడిని పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అవిలమల్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న, సుమతి, నలమాల ఉపేందర్, యల్లు అశోక్‌రెడ్డి, చామకూరి శ్రీనివాస్, బోలగాని భిక్షం, యాకస్వామి, ఉమేష్, వల్లపు రమేష్, మట్టిపెల్లి లింగయ్య, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావు తండ్రి రిటైర్డు ఉపాధ్యాయుడు నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, నాయకులు గుడిపాటి నరసయ్య, సీపీఎం నాయకులు తాటి విజయమ్మ, అవిలమల్లు, దొంగరి గోవర్ధన్, గిరిధర్ రెడ్డి, ఓరుగంటి సత్యనారాయణ, మాధవరావు, రాహుల్, వీరయ్య యాదయ్య, సుదర్శన్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తి : కొత్తగూడెంలో నర్సయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సామేల్


మద్దిరాలలో బోలగాని మల్లయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సామేల్

పోరాటాలను ఆదర్శంగా తీసుకోవాలి


చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


నూతనకల్‌లో..

దురాజ్‌పల్లి : ప్రాణం ఉన్నంత వరకు ప్రజల కోసమే పరితపించిన పైల వాసుదేవరావు జీవితం, విప్లవ పోరాటాలను ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ అన్నారు. గురువారం వాసుదేవరావు వర్ధంతి సందర్భంగా చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కునుకుంట్ల సైదులు, పోరండ్ల దశరథ, బండి రవి, పెద్దింటి అశోక్ రెడ్డి, దండి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆశయసాధనకు కృషి చేయాలి..

నూతనకల్ : ప్రతిఘటన ఉద్యమ నాయకుడు, గిరిజన సాయుధ పోరాట యోధుడు పైల వాసుదేవ రావు ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలోని గునగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన వాసుదేవ రావు వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వాసుదేవ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు మధు, గద్దం శ్రీను, కొప్పుల మణికుమార్, తన్నీరు శ్రీరాములు, మహేశం, సైదులు, వేణు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబా పూలేకు నివాళి


సూర్యాపేటలో పూలేకు నివాళులర్పిస్తున్న దామోదర్‌రెడ్డి, తదితరులు


మద్దిరాలలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సామేల్


తిరుమలగిరి : తొండ గ్రామంలో పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న కమిటీ సభ్యులు


సూర్యాపేట టౌన్ : జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డీటీఎఫ్ నాయకులు


చివ్వెంల : సూర్యాపేటలో జ్యోతిబా పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు


తుంగతుర్తిలో జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భానుపురి : సమాజ మార్పు కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహానుభావుల స్ఫూర్తిని భావితరాలకు అందించాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలు అన్నారు. గురువారం జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని ఎంజీరోడ్డులో గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణపిళ్లై, తలమల్ల హస్సేన్, కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, మట్టిపల్లి మల్లేష్, కొండపల్లి దిలీప్ రెడ్డి, అన్నేపర్తి రాజేష్, కుంభం రాజేందర్, బైరు వెంకన్నగౌడ్, చలమల్ల నరసింహ, కంచుకోముల వెంకట్, భూపతి నారాయణ, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పూలే జయంతి

జిల్లాకేంద్రంలోని కేంద్రశాఖ గ్రంథాలయంలో పూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కేవీ సీతారామశాస్త్రి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ కె.విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

సూర్యాపేటటౌన్ : బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన అణగారిన వర్గాల ఆశాకిరణం మహాత్మా జ్యోతిబా పూలే అని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య అన్నారు. పూలే జయంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్.రాములు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎస్.సోమయ్య, ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కేరళ భారతి, జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య, వీరారెడ్డి, ఆడం, రమేష్, అనిల్‌కుమార్, శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబా పూలే

మద్దిరాల : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే అని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, ఎంపీటీసీ మార్త అనిత కృష్ణమూర్తి, పచ్చిపాల సుమతి వెంకన్న, నలమాల ఉపేందర్, పాల్వాయి పరశురాములు, బాలయ్య, గంట నాగార్జున్ పాల్గొన్నారు.

అర్వపల్లి : జ్యోతిబా పూలే జయంతి వేడుకల సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది గురువారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీడీఓ డి.సందీప్‌కుమార్, పీఆర్ ఏఈ ఎస్. అశోక్, జూనియర్ అసిస్టెంట్ ఎం. నవీన్, సీఓ సంతోష, ఉప్పలమ్మ, మంజుల, సిబ్బంది ఉన్నారు.

తిమ్మాపురంలో..

తిమ్మాపురంలో అంబేద్కర్, పూలే అధ్యయన వేదికల ఆధ్వర్యంలో గ్రామంలోని పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళుర్పించారు. నివాళుర్పించిన వారిలో సామాజిక ఉద్యమ కారుడు, మాజీ సర్పంచ్ జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, చామకూరి నర్సయ్య, జీడి రవీందర్, వేములకొండ ఉప్పలయ్య, బీరవోలు వాసుదేవరెడ్డి, నిమ్మల శేఖర్, సతీష్, బాలరాజు, రాములు, జానయ్య, పెద్దరాములు, సైదులు, బాలరాజు, నాగేందర్, శ్రీను, లిమేందర్, వెంకన్న, శ్రావణ్ పాల్గొన్నారు.

చివ్వెంల : సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుపుకు మల్లయ్య, న్యాయవాదులు పాల్గొన్నారు.

అర్వపల్లిలో జ్యోతిబా పూలే జయంతి

అర్వపల్లి : అర్వపల్లిలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూలే, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య, దడిపల్లి వెంకట్, బందెల అర్వపల్లి, మచ్చ నర్సయ్య, వజ్జె శ్రీనివాస్, అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మోరపాక సత్యం, దిర్శనపు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

తిరుమలగిరి : మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను తిరుమలగిరి మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలో పూలే అధ్యయన వేదిక, బీసీ సంక్షేమ సంఘం, సామాజిక తెలంగాణ మహాసభ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, కందుకూరి సోమయ్య, కడెం లింగయ్య, శ్రీనివాస్, యాదగిరి, శ్రీనివాస్, మల్లయ్య పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : బడుగుల జీవనజ్యోతిగా నిలిచిన మహాత్మా జ్యోతిబా పూలే పలువురికి ఆదర్శనీయుడని తహసీల్దార్ మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన జ్యోతిబా పూలే జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఓ కృష్ణసందీప్, ఏపీఎం అజయ్, ఆర్ఐ మట్టయ్య పాల్గొన్నారు.

తిరుమలగిరి : మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను తొండ గ్రామంలో అభ్యుదయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు జంపాల భిక్షం, కృష్ణ, భాస్కర్, సైదులు, నాగరాజు, మధు, ప్రశాంత్, రవి, మల్లయ్య పాల్గొన్నారు.

జ్యోతిబా పూలే నేటి యువతరానికి స్ఫూర్తి

తుంగతుర్తి : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబా పూలే అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్, యూటీఎఫ్‌ల ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాములు, శ్రీనివాస్, వెంకన్న, యూటీఎఫ్ నాయకులు భీమనపల్లి శ్రీనివాస్, మల్లెపాక వెంకన్న, కొండగడుపుల క్రాంతి కుమార్, ఇరుగు సైదులు పాల్గొన్నారు.

పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

నూతనకల్ : మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయబ్ తహసీల్దార్ శ్రీధర్‌నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


అర్వపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ సందీప్, సిబ్బంది


పెన్‌పహాడ్ : తహసీల్దార్ కార్యాలయంలో..


నూతనకల్ : పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయబ్ తహసీల్దార్


సూర్యాపేటలోని జిల్లా గ్రంథాలయంలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పాఠకులు